క్లుప్తంగా

చిన్నారి వైద్యానికి సాయం



చిన్నారి తండ్రికి నగదు అందిస్తున్న యునైటెడ్ కాపు క్లబ్ సభ్యులు

సాక్షి స్పందన

పాలకొల్లు సెంట్రల్: సాక్షిలో జూన్ 6న ప్రచురితమైన 'పసిబిడ్డ వైద్యానికి ఆదుకోండి సారూ' శీర్షికన ప్రచురించిన కథనానికి దాతలు స్పందించారు. శుక్రవారం చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. పాలకొల్లు హౌసింగ్ బోర్డు కాలనీ 25వ వార్డుకు చెందిన జక్కంపూడి వెంకటేష్, దేవి దంపతుల మూడు నెలల కుమార్తె క్రానియో సినోస్టోసిస్ వ్యాధితో బాధపడుతుంది. ఆమె వైద్యానికి సుమారు రూ. 4 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. సమస్య తెలుసుకున్న పట్టణ యునైటెడ్ కాపు క్లబ్ సభ్యులు రూ. 31 వేల ఆర్థిక సాయం అందజేశారు. క్లబ్ గవర్నర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్, అధ్యక్షుడు పెనుమాక రామ్మోహనరావు, సెక్రటరీ జక్కంపూడి మధన్, ట్రెజరర్ కానూరి ప్రభాకరరావు పాల్గొన్నారు.

సమయస్ఫూర్తితో వ్యవహరించాలి

పెనుగొండ: వరదలు, తుఫాన్‌లు, అగ్ని ప్రమాదాలు, భూకంపం వంటి ప్రకృతి విపత్తుల సమయంలో సమయ స్ఫూర్తితో వ్యవహరించి పెను ప్రమాదాలను నివారించవచ్చని ఎన్డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ కమాండర్ పింటు నంది తెలిపారు. విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కోడేరులో ఎన్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. తహసీల్దారు ఎస్‌బీ సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు నాగేశ్వరరావు, డీఎస్పీ చలం శ్రీహరి పాల్గొన్నారు.

శ్రీరంగనాథరాజుకు మహిళల కృతజ్ఞతలు



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న చాకిరేవు పుంత మహిళలు

పెనుగొండ: సమస్యను విన్నవించగానే సత్వరం స్పందించి పరిష్కరించారంటూ వడలి చాకిరేవు పుంతకు చెందిన మహిళలు మాజీ మంత్రి , వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వంలో వడలిలో చాకిరేవు పుంత రహదారి సమస్యను మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో సత్వరం స్పందించి రహదారి నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుల సహకారంతో నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. దీంతో శుక్రవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంటి సాయిరామ్, ముద్దు వెంకట దుర్గ, పాలూరి దుర్గ, వెంపటాపు లక్ష్మీ దుర్గ, బండారు పుష్పకుమారి, పంపన ప్రభు, ప్రసాదు, మద్దు వీర వెంకట ప్రసాదు, పాలూరి కుమార్, వెంపటాపు తాతారావు పాల్గొన్నారు.

లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

జగనన్న సురక్షలో లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు, ఆచంట మండలాలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. జగనన్న సురక్షతో నియోజకవర్గంలో రోజుకు 8 సచివాలయాల్లో జగనన్న సురక్ష నిర్వహిస్తారన్నారు. వీటిని సమర్థవంతంగా నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసదొర, శ్రీదేవి, జగన్నాథం, ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం



పౌరహక్కుల దినోత్సవ సభలో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్

పోడూరు: ప్రతి నెలా 30వ తేదీన నిర్వహించే పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి మండల స్థాయిలో బాధ్యులైన అధికారులంతా హాజరుకావాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ ఆదేశించారు. పోడూరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం తహసీల్దార్ ఆర్వీ కృష్ణారావు అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ఆనందప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి చాలామంది ప్రభుత్వశాఖల అధికారుల గైర్హాజరు కావడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి అధికారులు గైర్హాజరుకావడంపై కమిషన్‌కు రిపోర్టు చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. దళితుల పరిరక్షణకోసం రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకే ప్రతీనెలా మండలంలోని ఒక గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి, ఎంపీడీఓ డి.సుహాసిని, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, డిప్యూటీ తహసీల్దార్ డి.రాజేష్, మండలపరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్‌ఐలు కె.రాంబాబు, త్రిమూర్తులు, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.మహేష్‌కుమార్, ఎంఈఓ జి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ

నరసాపురం రూరల్: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ప్రశాంతంగా సాగింది. చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎజెండాలో పేర్కొన్న, చేపట్టాల్సిన పలు పనులకు సంబంధించి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అయితే భూపతివారి వీధి నుంచి అంబేద్కర్ కమ్యూనిటీ హాలు వరకూ 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్డు ఏర్పాటు చేసేందుకు పిలిచిన టెండర్లలో 13.69 శాతం తక్కువకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ నాణ్యతతో ఎలా పనిచేస్తారంటూ సఖినేటిపల్లి సురేష్, కేసరి రాజు తదితరులు అనుమానం వ్యక్తం చేశారు. టెండర్ విషయంలో తక్కువ కోడ్ చేసినవారికి పనులు కట్టబెట్టడతామని, నాణ్యత విషయంలో అధికారులు పర్యవేక్షణ ఖచ్చితంగా ఉంటుందని ఏఈ సునీల్‌కుమార్ వివరణ ఇచ్చారు. ఇదే విషయమై కౌన్సిలర్లు కోటిపల్లి సురేష్, కొత్తపల్లి నాని, తదితరులు మాట్లాడుతూ గతంలో కూడా అంతకంటే తక్కువ కోడ్ చేసి పనులు దక్కించుకుని చేసిన నిర్మాణాలు సజావుగానే ఉన్నాయని పనుల నాణ్యత విషయంలో క్వాలిటీ కంట్రోల్ బోర్డు తనిఖీ ఉంటుందని అన్నారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో సిబ్బంది పనితీరుపై సభలో చర్చించారు. పట్టణంలోని వీధి దీపాల నిర్వహణకు ఆటోమెటిక్ ఆన్ ఆఫ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసేందుకు అంచనాలు సిద్ధం చేశామని వచ్చే కౌన్సిల్ సమావేశంలో ఆమోదానికి ఎజెండాలో పొందుపరుస్తామని కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు వివరణ ఇచ్చారు. వేసవిలో తాగునీటి సరఫరా నిర్వహణ తదితర విషయాలపై చర్చించారు. సమావేశం చివర్లో ప్రతిపక్ష సభ్యులు ఒకరితో ఒకరు వాగ్వివాదానికి దిగి గందరగోళ పరిస్థితులు సృష్టించడంతో చైర్ పర్సన్ సభను ముగించినట్లు ప్రకటించారు. సమావేశంలో కౌన్సిలర్‌లు బర్రి జయరాజు, బొంతు రాజశేఖర్, సోమరాజు దుర్గా భవాని, పతివాడ పద్మ, సఖినేటిపల్లి సురేష్, కేసరి రాజు, జిల్లెళ్ల దిలీప్, సిర్రా కాంతమ్మ, ద్వారా గంగా భవాణి, ఏడిదకోట సత్యనారాయణ (వైకేఎస్), అబేదా సుల్తానా, షేక్ యాకుబ్‌బాబి, వంగా కన్నా తదితరులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి



27వ వార్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ చెప్పారు. పట్టణంలోని 27వ వార్డులో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు, అలాగే బ్రాడీపేటలో రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్సీ శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, చింతలపూడి వైఎస్సార్ సీపీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ నాయకులు డీటీడీసీ బాబు, చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, అడబాల వెంకటరమణ, ఉప్పె పండుబాబు, పాలపర్తి కృపనాథ్, ఇజ్జాడ చినబాబు, యలకల రంగ, గేదెల నరసింహారావు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన

యలమంచిలి: చిన్న చిన్న కారణాల వల్ల ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులను గుర్తించి జగనన్న సురక్ష పథకంలో వారందరికీ న్యాయం చేయాలని సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు కోరారు. యలమంచిలి గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష పథకంపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గల్ఫ్ దేశాలకు వెళ్లడం వల్ల రేషన్‌కార్డులో పేరు లేకపోవడం, ఆధార్‌లో సమస్యల వలన పింఛన్ అందకపోయినా, పొలాలకు సంబంధించి మ్యూటేషన్ ఇలా అన్ని సమస్యలకు సురక్ష సర్వేలో పరిష్కారం పొందవచ్చునన్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా ఆదాయ, కుల, ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా ఇస్తారన్నారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్ రావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి), వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లుల బుజ్జి గ్రామ కార్యదర్శి పాలా శారదా శ్రీనివాస్, వీఆర్వో గోటేటి లక్ష్మీ నరసింహారావు (బుజ్జి) పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: జగనన్న సురక్షా సర్వేను వలంటీర్లు సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ డి.సుహాసిని ఆదేశించారు. జిన్నూరు సచివాలయం -1 పరిధిలో జరుగుతున్న సర్వేను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహణకు వారం రోజుల ముందు నుంచి వలంటీర్లు ఇంటింటికీ పర్యటించి ప్రజల నుంచి వివరాలు సేకరిస్తారన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వి.రాంబాబు, వీఆర్‌ఓ బుజ్జి పాల్గొన్నారు.

చురుగ్గా సీసీ రహదారి నిర్మాణ పనులు

పోడూరు: పోడూరు గ్రామంలో వెలగలమ్మ చెరువు, పెదపేట, కొత్తపేట ప్రాంతాల్లో సీసీ రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆయా పనులను శుక్రవారం గ్రామసర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గడపగడపకు మనప్రభుత్వం' కార్యక్రమంలో పెదపేట, వెలగలమ్మచెరువు, కొత్తపేట ప్రాంతాల్లో మట్టిరోడ్లతో ఎంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు దృష్టికి తీసుకురావడంతో ఆయన కృషితో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయన్నారు.

నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దానయ్య నాయుడు

నరసాపురం రూరల్: స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చల్లా దానయ్య నాయుడు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పూరెళ్ల శ్రీనివాస్, నిర్వహణ కమిటీ సభ్యులు ఉల్లంపర్తి సత్యనారాయణ, కొల్లాటి ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 147 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో చల్లా దానయ్యనాయుడుకు 117 ఓట్లు లభించగా ఆయన ప్రత్యర్థి తానుకొండ సంతోష్‌కుమారికి 29 ఓట్లు లభించాయి. అలాగే బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా అందే మణి, ప్రధాన కార్యదర్శిగా ఆర్ జిజకుమార్, జాయింట్ సెక్రటరీగా కొప్పిసెట్టి చిట్టిపద్మ, లైబ్రరీ కార్యదర్శిగా నారిన శ్రీనివాసరావు, క్రీడలు, సాంస్కృతిక వ్యవహారాల కార్యదర్శిగా సోడదాసి శ్రీధర్, కోశాధికారిగా బళ్ల శ్రీహరి, మహిళా ప్రతినిధిగా కుంచే దుర్గా భవాని, కార్యవర్గ సభ్యులుగా చదలవాడ జ్ఞానప్రకాష్, దొంగ నరసింహరాజు, ఓసూరి జ్యోతి మాంగళ్య, కోపల్లె నాగశిరీష, చల్లా జ్యోతి, ధనాల చాముండేశ్వరి, పులపర్తి హర్షవర్ధన్‌లు ఎన్నికయ్యారని తెలిపారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

టైలర్ ఉన్నత పాఠశాల బాధ్యత ప్రభుత్వానిదే

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



అమ్మ ఒడి నమూనా చెక్కును విద్యార్థులకు అందిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: టైలర్ ఉన్నత పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక టైలర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నాలుగో విడత జగనన్న అమ్మ ఒడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు మరియు ఎందరో మహానుభావులు విద్యనభ్యసించిన టైలర్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్‌లో ఈ పాఠశాలను జూనియర్ కాలేజీగా ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యా సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ మాట్లాడుతూ అక్షరాస్యతను పెంచేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 10,706 మంది విద్యార్థులకు సంబంధించి నమూనా చెక్కును విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, రాష్ట్ర కనీస వేతనాల చైర్ పర్సన్ బర్రి లీలా, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, విద్యా మౌలిక వసతుల సంక్షేమ కార్పొరేషన్ బోర్డు డైరక్టర్ కర్రి వేణు మాదవ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగరాయులు, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, మున్సిపల్ కమిషనర్ కె.వెంకట్రావు, ఎంఈఓ పుష్పరాజ్యం పాల్గొన్నారు.

యువతకు సముచిత స్థానం

నరసాపురం రూరల్: వైఎస్సార్ సీపీలో యువతకు సముచిత స్థానం కల్పిస్తున్నామని, ఇక్కడ కష్టపడి పని చేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి క్యాంపు కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ యువజన విభాగం సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత రాష్ట్ర ప్రగతి, సంక్షేమం, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

మాజీ మంత్రి రంగనాథరాజు ఔదార్యం



పెనుమంత్ర హైస్కూల్ సెంటర్‌లో జరిగిన ప్రమాదస్థలం వద్ద ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు

పెనుమంత్ర: పెనుమంత్ర హైస్కూల్ సెంటర్‌లో చర్చి ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఇద్దరు వ్యక్తులకు ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రథమ చికిత్స చేయించి సకాలంలో 108 వాహనంలో ఒక బాధితుడిని తణుకు ఆసుపత్రికి పంపే ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఆచంటలో తన కార్యాలయం నుంచి తాడేపల్లిగూడెం వెళ్తుండగా.. పెనుమంత్ర హైస్కూల్ సెంటర్‌లో ప్రమాదం ఆయన కంటపడింది. వెంటనే కారు ఆపి సంఘటనా స్థలానికి వెళ్లారు. తన కారులోని ఫస్ట్ ఎయిడ్ కిట్‌ను తెప్పించి ప్రథమ చికిత్స చేయించారు. వెంటనే 108 వాహనం రప్పించి తీవ్రంగా గాయపడిన బ్రాహ్మణచెరువు గ్రామానికి చెందిన మేడపాటి మల్లిఖార్జునరెడ్డి అనే యువకుడిని తణుకు ఆసుపత్రికి పంపించారు. మోటరుసైకిల్, సైకిల్ ఢీకొనడంతో ప్రమాదం జరగగా.. ఒకరికి స్వల్పగాయాలు కాగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

నేడు జగనన్న సురక్ష గ్రామసభలు

పోడూరు: 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 9.30 గంటలకు ఎంపీడీఓ డి.సుహాసిని పర్యవేక్షణలో పోడూరు-1 సచివాలయం వద్ద తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు పర్యవేక్షణలో తూర్పుపాలెం సచివాలయం పరిధిలో గ్రామసభలు నిర్వహించనున్నారు. జగనన్న సురక్ష సర్వేలో ప్రజలు సూచించిన సమస్యలను పరిష్కరించి గ్రామసభల్లో అర్హులైన వారికి ధ్రువపత్రాలు అందజేస్తామని ఎంపీడీఓ సుహాసిని తెలిపారు.

పెనుమంత్రలో..

పెనుమంత్ర: మండలంలోని భట్లమగుటూరు, ఆలమూరు గ్రామాల్లో శనివారం ఉదయం జగనన్న సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఈది అనిత ప్రవీణ్ శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు భట్లమగుటూరు. 10.30 గంటలకు ఆలమూరు గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద జరిగే ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, జిల్లా వైఎస్సార్ సీఅధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని వివరించారు.